క్లుప్తంగా

నేత్రపర్వం.. సీతారాముల కల్యాణం



తోటపల్లిగూడూరు : మండలంలోని వరకవిపూడి పంచాయతీ అనంతపురంలో వెలసిన శ్రీకోదండరామస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం ఆదివారం రాత్రి నేత్రపర్వంగా జరిగింది. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు జరిగాయి. ఈ క్రమంలో రాత్రి సీతారాముల కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా, అత్యంత వేడుకగా జరిగింది. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. భక్తులు విశేషంగా తరలివచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



కొడవలూరు : మండలంలోని నార్తురాజుపాళెం రైటర్‌తోపులో ఉన్న మహాలక్ష్మమ్మ ఆలయం వద్ద ఎంఎల్‌టీ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపకుడు చీపినాపి బాలకృష్ణ మాట్లాడుతూ ఎండలు మండుతున్న నేపథ్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు భరత్, కల్యాణ్, భద్రి, సాయి, రాంతేజ, అనిల్, మల్లి, శ్రీధర్, శ్రీను, నాగరాజు, ప్రవీణ్, శివ పాల్గొన్నారు.

బాకీ ఇవ్వలేదని యువకుడిపై దాడి

నెల్లూరు సిటీ: బాకీ చెల్లించలేదని యువకుడిపై ముగ్గురు దాడికి పాల్పడిన ఘటన రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలు..కొత్తకాలువ సెంటర్‌లో నాగేంద్రబాబు వెల్డింగ్ షాపు నిర్వహిస్తున్నాడు. ఆ ప్రాంతానికి చెందిన కిరణ్ వెల్డింగ్ పనులు చేయించుకుని కొంత నగదు బాకీ పెట్టాడు. మరోసారి పనులు చేయించుకుని నగదు ఇవ్వలేదు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య బాకీ విషయమై గొడవ జరిగింది. కిరణ్ తన ఇద్దరి స్నేహితులతో కలిసి కొత్త కాలువ సెంటర్‌లోని నాగేంద్రబాబు ఇంటికి వెళ్లి దాడికి పాల్పడ్డాడు. దీనిపై కోర్టు ఆదేశాలతో ఆదివారం రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

నేత్రపర్వంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

నెల్లూరు(బృందావనం): నగరంలోని వివిధ ప్రధాన ఆలయాల్లో వార్షిక బ్రహ్మోత్సవాలను నేత్రపర్వంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం దేవతామూర్తులకు విశేష పూజలు, వాహన సేవలు నిర్వహించారు. దేవతామూర్తులు విశేషాలకారాల్లో భక్తులను అనుగ్రహించారు.

- సంతపేట ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం గిన్నెబిక్ష, రాత్రి గంధర్వ వాహన సేవ నిర్వహించారు. ఉభయకర్తలుగా బచ్చు రామకృష్ణ, వాకిచర్ల గోవిందయ్య వ్యవహరించారు.
- ఉస్మాన్‌సాహెబ్‌పేట కోదండరామస్వామి ఆలయంలో ఉదయం సింహ వాహనోత్సవం, రాత్రి చంద్రప్రభ వాహనోత్సవం నిర్వహించారు. ఉభయకర్తలుగా పెసల జగదీష్, దుత్తలూరు అమరలింగేశ్వరరావు, డీ సుదర్శనరావు, డీ వేంకటేశ్వరరావు దంపతులు వ్యవహరించారు.

ఘనంగా భగవాన్ మహావీర్ జయంతి



నెల్లూరు(బృందావనం): నగరంలోని మండపాలవీధిలోని జైన మందిరంలో భగవాన్ మహావీర్ జయంతి వేడుకలను జైన శ్వేతాంబర్ మూర్తి పూజక్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం సక్రస్తవ్ మహాభిషేకంలో భాగంగా జైన మత గురువులు గచ్చాధిపతి ఉదయ్‌ప్రభ సురీశ్వర్ శిష్యబృందం నీలమ ప్రభశ్రీజీ పర్యవేక్షణలో సాధ్వీజీలు భగవాన్ మహావీర్‌కు క్షీరాభిషేకాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భగవాన్ మహావీర్ ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా తీర్చిదిద్దిన పల్లకిపై కొలువుదీర్చి సుమతి శ్రేయాన్స్ జైన్ డోలక్ బృందం ఆధ్వర్యంలో నగరోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో సోనల్‌జైన్, ప్రీతిజైన్ తమ మధురగాన సంగీతంతో ప్రణమిల్లారు. నగరంలోని జైన మతస్తులు కుటుంబ సమేతంగా పాల్గొని తమ భక్తిప్రపత్తులను చాటారు. ఈ కార్యక్రమాలను నెల్లూరు జైన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భేరీమల్‌జైన్, అరవింద్‌జైన్, కిషోర్‌జైన్ తదితరులు పర్యవేక్షించారు.

సోమిరెడ్డికి ఓటమి తప్పదు



గజమాలతో మంత్రి కాకాణికి స్వాగతం పలుకుతున్న వరిగొండ నేతలు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

తోటపల్లిగూడూరు : రానున్న ఎన్నికల్లో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ఓటమి తప్పదని, ఇవే ఆయన చివరి ఎన్నికలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని వరిగొండ పంచాయతీలో మంత్రి కాకాణి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా తట్టుగొళ్లపాళెం చేరుకున్న మంత్రి కాకాణికి స్థానిక ముస్లింలు ఘన స్వాగతం పలికారు. అనంతరం రావూరివారికండ్రిగ, దేవశాలమిట్టలో స్థానికులు అపూర్వ స్వాగతం పలికారు. మండలంలో రెండో పెద్ద పంచాయతీ అయిన వరిగొండలో ఇంటింటి వద్ద మంత్రి కాకాణికి మహిళలు దిష్టితీస్తూ, హారతులు పడుతూ దీవెనలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఓటమితో సోమిరెడ్డి రాజకీయ జీవితం ముగిసిపోతుందన్నారు. వరుస ఓటములతో అసహనంలో ఉన్న సోమిరెడ్డి ఏం మాట్లాడుతున్నాడో అతనికే అర్థం కావడం లేదన్నారు. గతంలో మంత్రిగా సర్వేపల్లికి ఏం చేశాడో చెప్పలేక తనపై లేనిపోని విమర్శలు గుప్పిస్తున్నాడన్నారు. నాలుగు దఫాలు సర్వేపల్లి ప్రజల తిరస్కారానికి గురై అడ్డదారిన మంత్రి పదవి పొందిన సోమిరెడ్డి నాడు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి అవినీతి అక్రమాలతో రూ.వందల కోట్లు దోచేశాడన్నారు. కరోనా కష్టకాలంలో తాను ప్రజల వెంట ఉంటే, సోమిరెడ్డి అల్లీపురం వదలి పక్క రాష్ట్రంలో తలదాచుకున్నాడన్నారు. అందుకే సోమిరెడ్డిని మరోసారి ఇంటికి పంపేందుకు సర్వేపల్లి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో పేదల అభ్యున్నతి కోసం ఐదేళ్లు కృషి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. రాష్ట్రంలో మరోదఫా ప్రజారంజక పాలన కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చింతరెడ్డి సత్యదీపక్ రెడ్డి, జానా శ్రీనివాసులుగౌడ్, జానా శేషు, షేక్. సుభాన్, శేఖరయ్య, ప్రశాంత్, జగదీష్, శ్రీహరి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రాజగోపురం నిర్మాణానికి శంకుస్థాపన



హోమం జరిపిస్తున్న అర్చకులు

పొదలకూరు : పట్టణంలోని శ్రీనివాస లేఅవుట్లో ఉన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో నూతన రాజగోపుర నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. రూ.50 లక్షల వ్యయంతో నిర్మించే రాజగోపురం పనులు కేసర్ల బాలాజీస్వామి పర్యవేక్షణలో జరుగుతాయని ఆలయ నిర్మాణ కమిటీ పేర్కొంది. ఈ రాజగోపురానికి అయ్యే ఖర్చును బాలాజీస్వామి భరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. కేసర్ల బాలాజీస్వామి శంకుస్థాపన గావించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో భక్తులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో నిర్మాణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పెండ్యాల రమణయ్యనాయుడు, వాకాటి శ్రీనివాసులురెడ్డి, సభ్యులు ఎం.శ్యాంప్రసాద్, చొప్పా వెంకటేశ్వర్లు, విష్ణు, మురళీ, దాసరి శ్రీనివాసులు, కొమ్మి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి నామినేషన్

వెంకటాచలం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సర్వేపల్లి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి సోమవారం వెంకటాచలంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం 10 గంటలకు వెంకటాచలం చేరుకుని నామినేషన్ దాఖలు చేస్తారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

వెంకటాచలం : బైక్ అదుపుతప్పి పడడంతో ఓ వ్యక్తి గాయపడిన ఘటన మండలంలోని సర్వేపల్లి సమీపంలో ఆదివారం జరిగింది. నెల్లూరు నగరంలోని వేదాయపాళెం ప్రాంతానికి చెందిన రాజేష్ పని నిమిత్తం బైక్‌పై నిడిగుంటపాళెం వెళ్తుండగా, సర్వేపల్లి సమీపంలో బైక్ అదుపుతప్పి పడింది. ఈ ప్రమాదంలో రాజేష్‌కు గాయాలవడంతో చికిత్స నిమిత్తం నెల్లూరుకు త రలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

పొదలకూరు : ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. మద్యం, నగదు అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని తెలిపారు. చెక్‌పోస్టులతో పాటు ప్రత్యామ్నాయ మార్గాల్లో కూడా నిఘా ఉంచాలని పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో కేంద్ర సాయుధ దళాలతో రూట్ మార్చ్ నిర్వహించి, ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా భరోసా కల్పించాలని తెలియజేశారు. ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్లను వెంటనే బైండోవర్ చేసి, వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు : వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన కోవూరులో పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి అతిథి గృహంలో పాటూరు రమేష్, జొన్నాదుల రవితో పాటు టీడీపీకి చెందిన వంద మంది ఎమ్మెల్యే ప్రసన్న సమక్షంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ మీద ఉన్న అభిమానంతో ఇప్పటివరకు టీడీపీలో పనిచేశామని, చంద్రబాబు మాటలకు విసిగిపోయి పార్టీని వీడినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ప్రసన్న మాట్లాడుతూ కొత్తగా వైఎస్సార్‌సీపీలో చేరిన వారు స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుంటూ వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం పనిచేయాలని తెలియజేశారు. అలాగే ఎస్ఎస్సార్ కాలనీకి చెందిన 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. కార్యక్రమంలో డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, తాటిపర్తి విజయ్, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైఎస్సార్‌సీపీ నేతలు అనూప్‌రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, దినేష్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, నరసింహులు రెడ్డి, ప్రసాద్, సాయి యశ్వంత్‌రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

రామతీర్థం నుంచి..

విడవలూరు: మండలంలోని రామతీర్థం గ్రామంలో టీడీపీకి చెందిన కుడుముల పరంధామయ్య, బొమ్మి వినయ్, దర్శిగుంట కిశోర్, జనసేన పార్టీకి చెందిన మర్లపాటి శ్రీరామ్, బొట్టుగుంట వినయ్, తాటిపర్తి అశోక్ తమ అనుచరులతో కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. నెల్లూరులోని ఎమ్మెల్యే నివాసంలో ప్రసన్న వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీలో చేరిన వారంతా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రశేఖర్, శ్రావణ్, నరేష్, హరి తదితరులు పాల్గొన్నారు.



విడవలూరు : పార్టీలో చేరిన వారితో ప్రసన్న

కృష్ణపట్నంలో చెక్కుచెదరని అభిమానం

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి కాకాణి

ముత్తుకూరు : కృష్ణపట్నంలో వైఎస్సార్‌సీపీపై చెక్కుచెదరని అభిమానం చూపుతున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ముత్తుకూరు మండలం కృష్ణపట్నం గ్రామంలో మంత్రి కాకాణి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల సోమిరెడ్డి సోషల్ మీడియాలో కృష్ణపట్నంలో వైఎస్సార్‌సీపీ ఖాళీ అయ్యిందని ప్రచారం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఖాళీ అయితే ఇంతమంది ప్రజలు ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. సోమిరెడ్డి గెలుపుపై కలలు కంటున్నాడని, అది అసాధ్యమన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, తాను చేసిన అభివృద్ధే వైఎస్సార్‌సీపీని గెలిపిస్తాయన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ వజ్రమ్మ, ఉప సర్పంచ్ రాగాల వెంకటరత్నం, నెల్లూరు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవెంకటేశ్వర కళాశాలకు అవార్డులు



లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకుంటున్న కళాశాల చైర్మన్ గుణశేఖర్

కొడవలూరు: నార్తురాజుపాళెంలోని శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలకు ఓవరాల్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డ్ దక్కింది. అదేవిధంగా కళాశాల చైర్మన్ డాక్టర్ పి.గుణశేఖర్‌కు 'ఆచార్య లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్' అవార్డు దక్కింది. విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో బ్రెయినో విజన్ సంస్థ ఆదివారం నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ఏఐసీటీఈ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ బుద్ధ చంద్రశేఖర్ చేతుల మీదుగా ఈ అవార్డులను బహూకరించారు. కళాశాలకు దక్కిన ఓవరాల్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డును ప్రిన్సిపల్ వి.అనిల్ కుమార్ అందుకోగా, లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డును చైర్మన్ గుణశేఖర్ అందుకున్నారు.

మీ ఇంటి బిడ్డలా సేవ చేస్తా..



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

- ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు : గడిచిన ఐదేళ్లలో కష్టసుఖాల్లో తోడున్నా.. రానున్న కాలంలోనూ మీ ఇంటి బిడ్డలా సేవ చేస్తా అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కోరారు. మండలంలోని గంగవరం పంచాయతీ పరిధిలో ఆయన ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత గంగవరం సర్పంచ్ యేడెం లక్ష్మీకుమారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లోనూ సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. వివిధ సంక్షేమ పథకాల రూపంలో గ్రామంలో రూ.15.17 కోట్లు ప్రజలకు అందినట్లు చెప్పారు. ప్రజలకు అవసరమైన ప్రతి విషయాన్ని తెలుసుకుని తాగునీరు, మౌలిక వసతులు కల్పించినట్లు తెలియజేశారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. ఇదే అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే, మే 13న ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. మీ కష్టసుఖాల్లో తోడున్నానని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లింలు ఇలా ఎవరు తన ఇంటికి వచ్చినా సంతోషంతో ఆహ్వానించి కూర్చోబెట్టి మాట్లాడుతానని తెలిపారు. అయితే కోవూరు టీడీపీ అభ్యర్థికి పేదలంటే పడదని, కావాలంటే నెల్లూరులో ఎవరిని అడిగినా చెబుతారన్నారు. పేదల కోసం 33 సంక్షేమ పథకాలు ఇస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, ఉప సర్పంచ్ మోషే, వైఎస్సార్‌సీపీ నాయకులు చెన్నయ్య, నరసింహులురెడ్డి, దినేష్ రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేబాలలో వైఎస్సార్‌సీపీ ఆత్మీయ సమావేశం



సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని రేబాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి పాల్గొని, మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ గెలుపునకు కార్యకర్తలు, నాయకులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. చిరమన సురేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, టౌన్ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, భాస్కర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వీఎస్‌యూ అధ్యాపకునికి అవార్డు



యువ ఆచార్య అవార్డు అందుకుంటున్న సుబ్బారెడ్డి

వెంకటాచలం : వీఎస్‌యూ అధ్యాపకుడు బి.వెంకటసుబ్బారెడ్డికి బ్రెయినో విజన్ సంస్థ ద్వారా యువ ఆచార్య అవార్డు అందుకున్నారు. విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బ్రెయినో విజన్ సంస్థ ఆధ్వర్యంలో భారత్ ఎడ్యుకేషన్ ఎక్స్‌లెన్స్ అవార్డు–2024 కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గత 14 ఏళ్లుగా వీఎస్‌యూలో విద్యార్థులతో అనేక కమ్యూనిటీ కార్యక్రమాలు నిర్వహించిన బి.వెంకటసుబ్బారెడ్డికి యువ ఆచార్య అవార్డుకు ఎంపిక చేశారు. ఈ మేరకు అవార్డును ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ చీఫ్ కో–ఆర్డినేటర్ బుద్ధ చంద్రశేఖర్, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి పీ.వీ.జీ.డీ ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.

వైఎస్సార్‌సీపీలో 30 కుటుంబాల చేరిక



పార్టీలో చేరిన వారితో వైఎస్సార్‌సీపీ నాయకులు

విడవలూరు: విడవలూరుకు చెందిన 30 టీడీపీ కుటుంబాలు ఆదివారం వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అనంతరం అచ్యుత్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని, కోవూరు ఎమ్మెల్యేగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలియజేశారు.

సంక్షేమ సారథిని గెలిపించండి



పొదలకూరు : ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ కోవూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి ఓటర్లను కోరారు. మండలంలోని కాగులపాడు పంచాయతీ శ్రీరంగరాజపురంలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సతీష్‌రెడ్డి, నాయకులు శివారెడ్డి, రమేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి

మనుబోలు : హామీలన్నింటినీ నెరవేర్చి మాట నిలబెట్టుకున్న ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత కోరారు. మనుబోలులోని చంద్రమౌళినగర్, బీసీ కాలనీ, తూర్పుసంగం, సంజీవయ్య కాలనీ తదితర ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని వారికి వివరించారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచిన విషయాన్ని గుర్తుచేశారు. కాకాణి ఇంటి పెద్ద బిడ్డలా ప్రజలకు సేవలందించారని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రతి సమస్యను నాన్న పరిష్కరించారన్నారు. ఇప్పుడు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరిస్తారని తెలిపారు. తొలుత పూజితకు గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. ఆమె వెంట ఎంపీపీ గుండాల వజ్రమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు చిట్టమూరు అనితమ్మ, సర్పంచ్ కంచి పద్మమ్మ, ఉప సర్పంచ్ కడవేటి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ దువ్వూరు రాజేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు హరగోపాల్‌రెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సాయిమోహన్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రవీంధర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, రమేష్, రఫీ, రమణయ్య, మహేంద్రవర్మ, దయాకర్, సుధాకర్‌రెడ్డి, గిరి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా..

పొదలకూరు : మండలంలోని నల్లపాళెం గ్రామంలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పల్లెల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించే కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నంది శ్రీనివాసులురెడ్డి, పార్లపల్లి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న రజత్‌కుమార్‌రెడ్డి



మనుబోలు : ఎన్నికల ప్రచారంలో పూజిత